క్లుప్తంగా

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

– ఏపీఎస్‌పీడీసీఎల్ పర్యవేక్షక ఇంజినీరు ఎస్.రమణ



కడప కార్పొరేషన్: విద్యుత్తు ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ ఎస్‌పీడీసీఎల్ పర్యవేక్షక ఇంజినీరు ఎస్.రమణ కోరారు. కడప విద్యుత్ భవన్‌లో విలేకరులతో ఆయన మాట్లాడుతూ తెగిపడిన విద్యుత్ వైర్లకు దూరంగా ఉండి సిబ్బందికి తెలియజేయాలన్నారు. ఫిర్యాదు చేయుటకు టోల్ ఫ్రీ నెంబర్ 1912 వినియోగించుకోవాలని తెలిపారు. పొలాలలో ట్రాన్స్‌ఫార్మర్లకు కొంత స్థలం కేటాయించుకుని వాటి వద్దకు ఎవరూ వెళ్ళవద్దని సూచించారు. విద్యుత్ లైన్ల కింద బోర్లు వేయరాదని స్టార్టర్ తేమ ప్రాంతానికి ఏర్పాటు చేసుకోవాలన్నారు. తీగలు భూమి మీద కాకుండా ఎత్తులో కనపడే విధంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. బహిరంగ ప్రదేశాలలో విద్యుత్ కంచె ఏర్పాటు చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సొంతంగా విద్యుత్తు మోటార్ల మరమ్మతులు చేసుకోకుండా అధికారులకు లేదా సిబ్బందికి తెలియజేయాలన్నారు.

వ్యక్తి అరెస్ట్

కడప అర్బన్ : కడప నగరంలోని రాజీవ్‌నగర్ సమీపంలో బుధవారం రాజారెడ్డి వీధికి చెందిన సుధీర్ అనే వ్యక్తి అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా ఎస్ఐ రంగస్వామి అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 20 క్వార్టర్ బాటిళ్ల మద్యంను సీజ్ చేశారు.

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి

కడప కార్పొరేషన్ : కడప అసెంబ్లీ నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం జోరుగా, హుషారుగా సాగుతోంది. ఎన్నికలకు నాలుగు రోజులే ఉండటంతో వాడవాడలా ప్రచారం హోరెత్తిపోతోంది. బుధవారం సాయంత్రం 26వ డివిజన్‌లోని మాసాపేటలో ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న 2019 ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేశారన్నారు. అందుకే జనమంతా మా నమ్మకం నువ్వే జగన్ అంటున్నారని తెలిపారు. ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుండ్లపల్లి గరుడాద్రి, ఎస్సీసెల్ నగర అధ్యక్షుడు కంచుపాటి బాబు, పి. సంపత్ కుమార్ పాల్గొన్నారు.



29వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజద్‌బాషా

మహిళల రక్షణకు జగనన్న మళ్లీ రావాలి

రాష్ట్రంలో మహిళల రక్షణకు జగనన్న మళ్లీ రావాలని 20వ డివిజన్ కార్పొరేటర్ వై. మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి అన్నారు. బుధవారం వారి ఆధ్వర్యంలో ప్రకాష్‌నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని, తద్వారా జగనన్నను మరోసారి సీఎం చేయాలని కోరారు. బ్యాలెట్ పత్రాలు, టేబుల్, ప్యాకెట్ క్యాలెండర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు ఉచిత వైద్యం జగనన్నతోనే సాధ్యం

నిరుపేదలకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డా. శివా నాయక్ అన్నారు. బుధవారం నగరంలోని పలు ఆసుపత్రుల్లో వైద్య విభాగం నాయకులు ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంచి ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా అంజద్‌బాషాను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి డా. వి. ప్రతాప్‌రెడ్డి, నగర అధ్యక్షుడు డా. సతీష్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు డా. పవన్‌రెడ్డి, నగర కార్యదర్శి డా. పెంచలయ్య పాల్గొన్నారు.

జగనన్నే మా నమ్మకం

జగనన్నే ప్రజల నమ్మకమని మాజీ మున్సిపల్ చైర్మన్ హరీంద్రనాథ్ అన్నారు. బుధవారం 25వ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ బలిజ సామాజిక వర్గానికి చెందిన నాయకులు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కడప ఎమ్మెల్యేగా అంజద్‌బాషాకి, ఎంపీగా వైఎస్ అవినాష్‌రెడ్డికి ప్రజలు అమూల్యమైన ఓట్లు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు తుమ్మలకుంట శివశంకర్, బి. శివకేశవ, దాసరి శివప్రసాద్, తోటక్రిష్ణ, ఏ. వెంకటేశ్వర్లు, రామక్రిష్ణ, సుదర్శన్ రాయల్, మస్తాన్, శ్రీరాములు, పత్తిరాజేశ్వరి, స్వర్ణ కుమారి, ఉమామహేశ్వరి, మల్లీశ్వరి పాల్గొన్నారు.



20వ డివిజన్ ప్రకాష్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ వై మాధవి, డివిజన్ ఇన్‌చార్జి శ్రీరంజన్‌రెడ్డి



25వ డివిజన్‌లో ప్రచారం నిర్వహిస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ హరీంద్రనాథ్



ఆసుపత్రుల్లో ప్రచారం చేస్తున్న వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డా. శివానాయక్

'కూచిపూడి'లో ఉచిత శిక్షణ

కడప కల్చరల్ : ఆర్యవైశ్యుల బాలబాలికలకు కూచిపూడి నృత్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ మహిళా విభాగం అధ్యక్షురాలు నాగ పుష్పాంజలి తెలిపారు. కడప అంబేడ్కర్ భవన్ ఎదురుగా ఉన్న శిక్షణాలయంలో 5 నుంచి 15 ఏళ్ల మధ్య వయస్సుగల వారికి శిక్షణ ఇస్తామన్నారు. ఈనెల 10 నుంచి జూన్ 15 వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఆసక్తిగల వారు ఈనెల 9వ లోపు దరఖాస్తు చేసుకోవాలని.. వివరాలకు 79812 70971 సంప్రదించాలన్నారు.

ఎన్నికల్లో 'ఎన్ఎస్ఎస్' సేవలు అందించాలి

వైవీయూ : జిల్లాలో ఈనెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో పోలింగ్ కేంద్రాల పరిధిలో సేవలు అందించేందుకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ముందుకు రావాలని కమలాపురం స్పెషల్‌బ్రాంచ్ డీఎస్పీ సుధాకర్ కోరారు. వైవీయూ జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో వలంటీర్లకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలలో భాగస్వామ్యులై ఓటర్లందరూ ఓటు హక్కును వినియోగించుకునేలా సహాయపడాలన్నారు. సీఐ కె. నాగరాజు మాట్లాడుతూ వలంటీర్లకు సౌకర్యాలు, రవాణా చార్జీలు అందజేస్తామన్నారు.

టీకాలను వేయాలి

కడప కోటిరెడ్డిసర్కిల్ : పోలియోతోపాటు ఇతర మహమ్మారి దరిచేరకుండా ఉండేందుకుగాను వ్యాధి నిరోధక టీకాలను తప్పక వేయాలని నాగరాజుపేట అర్బన్ హెల్త్ ట్రైనింగ్ సెంటర్ హెల్త్ ఎడ్యుకేటర్ ప్రసన్నలత సూచించారు. బుధవారం రాజారెడ్డివీధిలో శిక్షణా వైద్యులకు హెల్త్ ఎడ్యుకేటర్ వ్యాధి నిరోధక టీకాల ప్రాముఖ్యతను తెలియజేశారు.

మేలు చేసిన సీఎం జగన్‌ను గెలిపించండి



కమలాపురం: గంగవరంలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి



చెన్నూరు: ఉప్పరపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



పెండ్లిమర్రి: జంగంరెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి



కమలాపురం: 6వ కౌన్సిల్ వార్డులో ప్రచారం చేస్తున్న ఇస్మాయిల్



చెన్నూరు: చిన్నమాచుపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న నవ్యతేజ

కమలాపురం : ప్రజలకు మేలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని గంగవరం గ్రామానికి చెందిన సాయినాథ శర్మ అనుచరులు మల్లికార్జున, సుబ్బరాయుడు, సాంబ, రఘురాం, లక్ష్మయ్య, సాంబ శివ తదితర 30 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరాయి. ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి కండువాలు కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన డీసీసీబీ మాజీ చైర్మన్ అనిల్‌కుమార్ రెడ్డి, నియోజకవర్గ నాయకుడు సాయినాథ శర్మ, రాష్ట్ర అధికార ప్రతినిధి నిమ్మకాయల సుధాకర్‌రెడ్డి, కృష్ణసాయిరెడ్డి తదితరులతో కలసి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను, ఎంపీ అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు మేలు చేసే విధంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన చర్యలను చంద్రబాబు అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్సార్ ఆసరా, ఇన్‌పుట్ సబ్సిడీ, విద్యా దీవెన, వసతి దీవెన నిధులను విడుదల చేయకుండా ఈసీకి చంద్రబాబు ఫిర్యాదు చేశారని మండి పడ్డారు. ఆరు మాసాల క్రితం తెలంగాణలో ఎన్నికలు జరిగాయని, అక్కడ నిధులు విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఈసీ ఏపీలో ఎందుకు అడ్డుకుందని ప్రశ్నించారు. ఏపీకి ఒక న్యాయం, తెలంగాణకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. పేద ప్రజలకు మేలు చేసే జగనన్నను మరో సారి ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సంబటూరు ప్రసాద్ రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, లక్ష్మీ నారాయణరెడ్డి, ఎస్‌సీ పుల్లారెడ్డి, గంగాధర్ రెడ్డి, వంశీధర్ రెడ్డి, స్థానిక నాయకులు హీరామియ్య, రాజశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, పుల్లయ్య, ఓబులేసు, అసిక్, అన్సర్ బాషా, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటేద్దాం

ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ స్టేట్ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్ తెలిపారు. బుధవారం ఆయన కమలాపురం నగర పంచాయితీ పరిధిలోని 6వ వార్డులో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఖాద్రి, గౌస్‌మోదీన్ పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అభివృద్ధి సాధ్యం

చెన్నూరు : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి కోడలు పోచం రెడ్డి నవ్య తేజ అన్నారు. బుధవారం ఆమె మండలంలోని చిన్నమాచుపల్లెలో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్‌వీఎస్ఆర్, సుబ్బారెడ్డి, (చిన్న) బుచ్చిరెడ్డి, చంటి, సుబ్బారావు, శివ ,శీను, నిత్య, నాగమణి పాల్గొన్నారు.

■ చెన్నూరులో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి ఇతర నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిని, ఎంపీ అవినాష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, ముదిరెడ్డి సుబ్బా రెడ్డి, రఘురాం రెడ్డి, మోహన్ రెడ్డి, , సిద్దవటం హరి, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, జేఏసీ కన్వీనర్లు నిరంజన్ రెడ్డి, ఆరవేటి శ్రీనివాసులు, మెడికల్ రవి రెడ్డి, గుమ్మల సాయికుమార్ రెడ్డి, నీలం శ్రీనివాసులు రెడ్డి, టి ఎన్ చంద్ర రెడ్డి, సీతారాం , నిత్యపూజ, కృష్ణ పాల్గొన్నారు

సీఎం జగన్ తోనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తోనే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన చెన్నూరు మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ముఖ్యమంత్రి చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఓటర్లకు తెలిపారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, బంగారు నాగయ్య యాదవ్, మాజీ ఎంపీటీసీ నరసయ్య యాదవ్, ఎంపీటీసీ నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

■ మైనార్టీ కాలనీలో నాయకులు అన్వర్ బాష , మునీర్ అహ్మద్, అబ్దుల్ రబ్, వారిష్, హజ్రత్, నూర్, ఇబ్రహీం, జుమన్, కరీం ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేశారు.

■ చెన్నూరు చౌడమ్మ వీధి, పాత గాంధీ నగర్‌లలో సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, సాదు కిషోర్, డీలర్ శ్రీనివాసులు, మాజీ డీలర్ శీను ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

■ రామనపల్లెలో దేవగుడి భాస్కర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, రామన చంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, మడక వెంకటసుబ్బయ్య, మడక వెంకటరమణ, వార్డ్ మెంబర్స్ రామయ్య తదితరులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు.

■ మండలంలోని ఉప్పరపల్లి గ్రామపంచాయతీలో తుమ్మల త్రిలోక నాథరెడ్డి, ఎర్రసాని మోహన్ రెడ్డి, గాజులపల్లి జయరామిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మల్లేశ్వర్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సూర్య నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయండి

వీరపునాయునిపల్లె : రాష్ట్ర ప్రజల సంక్షేమం కోరుకొనే వ్యక్తి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మళ్లీ ఆయనను ముఖ్యమంత్రిని చేసుకోవాలని రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని బుసిరెడ్డిపల్లె గ్రామంలో స్థానిక నాయకులతో కలసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి గడపకు వెళ్లి గతంలో చంద్రబాబు అందించిన పాలనకు, ప్రస్తుతం వైఎస్ జగన్ అందించిన పాలనకు ఉన్న తేడాలను ఓటర్లకు వివరించారు. 13వ తేదీన జరగబోవు ఎన్నికల్లో రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీ అవినాష్‌రెడ్డిని మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. స్థానిక నాయకులు శ్రీనివాసుల్‌రెడ్డి, బాలగంగిరెడ్డి, చంద్ర ఓబుల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, గంగాధర్‌రెడ్డి, సోమయ్యయాదవ్ పాల్గొన్నారు.

జోరుగా సాగుతున్న ప్రచారం

మండలంలో మండల కన్వీనర్ రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం జోరుగా సాగుతోంది. తాటిమాకులపల్లె, కదిరేపల్లె, యు రాజుపాలెం గ్రామాల్లో జరుగుతున్న ప్రచారంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి సోదరుడు పోచం రెడ్డి శ్యామసుందర్‌రెడ్డి పాల్గొన్నారు. కమలాపురం ఎమ్మెల్యే అభ్యర్థి మా అన్న రవీంద్రనాథ్ రెడ్డిని, ఎంపీ అవినాష్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి ముందుకు సాగాలంటే మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటరామిరెడ్డి, శ్యామసుందర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, నన్నేసాబ్, కుల్లాయప్ప, గంగిరెడ్డి, ప్రసాదురెడ్డి, నరసింహారెడ్డి, నాగిరెడ్డి, మస్తాన్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న మళ్లీ సీఎం కావాలి

పెండ్లిమర్రి : గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలంటే జగనన్న మళ్లీ సీఎం కావాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి, అల్లుడు డాక్టర్ విజయభాస్కర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం రంపతాడు గ్రామ పంచాయితీలోని రంపతాడు, జంగంరెడ్డిపల్లె, కొత్తపల్లె, మమ్ముసిద్దుపల్లె, ఎగువపల్లె గ్రామాల్లో వారు ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర్‌రెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, పాలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, సర్పంచ్ సంజీవ్, ఎంపీటీసీ సునిత, వైఎస్సార్‌సీపీ నాయకులు క్రిష్టారెడ్డి, సురేష్‌కుమార్‌రెడ్డి, వినోద్ కుమార్‌రెడ్డి, విజయకుమార్‌రెడ్డి, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



కమలాపురం : పట్టణంలో పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి



వీరపునాయునిపల్లె: మేనిఫెస్టో గురించి ఓటర్లకు వివరిస్తున్న రాష్ట్ర మైనింగ్ డైరెక్టర్ వీరప్రతాప్‌రెడ్డి



వీరపునాయునిపల్లె: యు. రాజుపాలెంలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న పోచంరెడ్డి శ్యామసుందర్‌రెడ్డి



చెన్నూరు: ప్రచారం నిర్వహిస్తున్న గుమ్మా రాజేంద్రప్రసాద్‌రెడ్డి, చీర్ల సురేష్‌యాదవ్

రహదారులపై నీరు నిలవకుండా చర్యలు



అధికారులతో మాట్లాడుతున్న నగరపాలక కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప కార్పొరేషన్ : కడప నగరంలో మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ ఆదేశించారు. బుధవారం మార్నింగ్ విజిట్‌లో భాగంగా ఆయన పలు ప్రాంతాల్లో పర్యటించి రోడ్లు, కాలువలు, పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అంబేడ్కర్ జంక్షన్ నుంచి వై జంక్షన్ వరకూ ఏర్పాటు చేసిన కాలువలోకి వర్షపునీరు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, రిమ్స్ అండర్ బ్రిడ్జి వద్ద గల్వర్ మిషన్‌తో నిల్వ ఉన్న నీటిని తొలగించాలన్నారు. పోలుగారిపల్లెలో కాలువల్లో పూడిక తీయించాలన్నారు. విశ్వనాథపురం రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద నిలిచిన నీటిని మోటార్ల ద్వారా తొలగించాలన్నారు. సాయిబాబా స్కూల్ వద్ద కల్వర్టుల్లో పూడిక తీయించాలన్నారు. నగరంలో ఎక్కడా నీరు నిలబడకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు శానిటేషన్ సెక్రటరీలు, ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా రెడ్‌క్రాస్ వ్యవస్థాపకుడి జయంతి



డోనెంట్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులు, సిబ్బంది

కడప కల్చరల్ : ఇండియన్ రెడ్‌క్రాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కడప నగరంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపకులు హెన్రీ డోనెంట్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఆయన చిత్రపటానికి కార్యాలయంలో సంస్థ స్పెషల్ ఆఫీసర్ శివశంకర్‌రెడ్డి పూలమాల అలంకరించి నివాళులర్పించారు. అనంతరం బాటసారులు, నగర వాసుల కోసం నగరంలోని సంధ్య సర్కిల్ వద్ద మజ్జిగ, మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ముఖ్య అతిథిగా మానవతా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రామ చంద్రారెడ్డి హాజరై ప్రారంభించారు. సంస్థ కార్యాలయంలో సేకరించిన రక్తాన్ని రిమ్స్‌లోని తలసీమియా బాధితులకు అందజేస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సంస్థ స్పెషల్ ఆఫీసర్ శివశంకర్ రెడ్డి 70వ సారి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యశస్వి, సొసైటీ సిబ్బంది, వలంటీర్లు, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

గాలి, వాన బీభత్సం

కడప కార్పొరేషన్/ కడప కోటిరెడ్డి సర్కిల్: జిల్లాలో గాలి, వాన బీభత్సాన్ని సృష్టించింది. జిల్లా కేంద్రమైన కడపలో మంగళవారం రాత్రి ఈదురుగాలులు, భారీ శబ్దాలతో ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. గాలి, వాన వల్ల నగరంలో విద్యుత్ వ్యవస్థ అతలాకుతలమైంది. చాలాచోట్ల స్తంభాలు ఒరిగిపోగా, విద్యుత్ వైర్లు తెగిపోయాయి. పలుచోట్ల చెట్లు నేలకూలాయి. రాత్రంతా ఎడతెరపి లేకుండా వాన కురవడంతో కడప నగరంలోని ఆర్టీసీ బస్టాండు, గురుకుల్ విద్యాపీఠ్ పరిసరాల్లో పెద్ద ఎత్తున నీరు నిలిచింది. లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి.



కడప ఆర్ఎం కార్యాలయం వద్ద వర్షపు నీరు

చెన్నూరులో భారీ వర్షం

చెన్నూరు : మంగళవారం రాత్రి 11 గంటల నుంచి చెన్నూరు మండల వ్యాప్తంగా ఉరుముల శబ్దాలతో భారీ వర్షం కురిసింది. పెనుగాలుల తాకిడికి చెన్నూరు, రామనపల్లి, ఉప్పరపల్లి పరిసర ప్రాంతాల్లో వ్యవసాయ పొలాల్లో విద్యుత్ స్తంభాలు కూలిపోయి విద్యుత్ తీగలు తెగిపడ్డాయి.

ఓటర్లలో చైతన్యం తెచ్చేందుకు ముగ్గుల పోటీలు

కడప కార్పొరేషన్ : ఓటర్లలో చైతన్యం తెచ్చేందుకు కడప నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో కడప రాజీవ్ పార్క్ వద్ద ప్రత్యేక రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈనెల 13వ తేదీ జరగబోయే ఎన్నికల నేపథ్యంలో ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో చైతన్యం తెచ్చేలా ముగ్గుల పోటీలు నిర్వహించగా, పెద్ద సంఖ్యలో యువతులు, మహిళలు పాల్గొని ఓటు హక్కు వినియోగంపై ప్రజల్లో అవగాహన కల్పించేలా ముగ్గులు వేశారు. వారిని నగరపాలక కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.



ముగ్గులను పరిశీలిస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్, అధికారులు